**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ 11.02.2025** **సమయం. 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం -పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
2. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ విజృంభించిన నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ –పౌల్ట్రీ ఫాంల పై నిఘా పెంచింది.
3. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో అనేక సవాళ్లు ఉన్నాయని- వాటిని ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించాలని MRPS అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.
4. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇసుక తగినంత పరిమాణంలో లభ్యమయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది.

.....................................

**ELECTRICITY**

రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఈ రోజు ఆయన - విద్యుత్ పంపిణీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, విద్యుత్ సరఫరా ప్రణాళికపై చర్చించారు. సమావేశంలో. ఉపముఖ్యమంత్రి గత ఏడాది విద్యుత్ డిమాండ్ నమూనాలను విశ్లేషించి, రాబోయే నెలల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు తీసుకున్న చర్యలను పరిశీలించారు. .....PN

**ACCIDENT**

ఉత్తరప్రదేశ్, ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాకు వెళ్ళి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో ఈ ఉదయం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు భక్తులు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను జబల్‌పూర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను- హైదరాబాద్‌లోని సరూర్‌నగర్, తార్నాక, నాచారం వాసులుగా గుర్తించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంపై - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేసి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. భక్తుల మృతి పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

MIDDAY

**SEETHAKKA**

సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ పాలసీస్ –CRISP కార్యదర్శి సభ్యులు- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుబ్రమణ్యం ఈరోజు సచివాలయంలో - రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తో సమావేశమయ్యారు. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ విద్య, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను మెరుగుపరచడం, మహిళా సాధికారతను పెంపొందించడంపై ప్రధానంగా చర్చించారు. 14 రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరిస్తున్న CRISP, తెలంగాణకు తన నైపుణ్యం, సేవలను ఉచితంగా అందించడానికి ముందుకొచ్చింది. గ్రామ సభలు నిర్వహించడం, గ్రామ పంచాయతీలను - స్వయం సమృద్ధి చేయడం, స్థానిక పాలనలో సంస్కరణలు తీసుకురావడం వంటి కార్యాచరణ వ్యూహం అవసరమని మంత్రి సీతక్క పునరుద్ఘటించారు. స్థానిక ఎన్నికలు పూర్తయి, కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు ముందే ఈ కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయాలని సీతక్క CRISPని కోరారు. ఈ సహకారంలో భాగంగా CRISP - తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది.

......PN 15

**SC**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై - మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి -ఎంఆర్‌పిఎస్ నాయకుడు - మంద కృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య ఈరోజు జరిగిన సమావేశం సానుకూలంగా ముగిసింది. అనంతరం మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... వర్గీకరణ ప్రక్రియకు ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని సంతోషం వ్యక్తం చేస్తూ, తాము ప్రభుత్వానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. వర్గీకరణ ప్రక్రియలో అనేక సవాళ్లు ఉన్నాయని వాటిని ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తదుపరి సమీక్ష, పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్‌కమిటీ, లీగల్ కమిషన్ దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి -ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులను కోరినట్టు, ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. .......PN 12

**BIRD FLU:**

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ విజృంభించడంతో గత కొద్దిరోజులుగా వేలాది కోళ్లు మృత్యువాత పడిన నేపథ్యంలో - రాష్ట్ర పశుసంవర్థక శాఖ –పౌల్ట్రీ ఫాంల పై నిఘా పెంచింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని కోళ్ల ఫారాల్లో బర్డ్‌ఫ్లూ ప్రబలడంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఖమ్మం జిల్లా ప్రభావిత జిల్లాలకు ఆనుకుని ఉండడంతో, కోళ్ళఫారాల నుంచి చికెన్ లోడుతో కూడిన వాహనాలు రాకుండా సరిహద్దులను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా, ఇతర రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాపిచండంతో పశుసంవర్ధక శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా రాకుండా సరైన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. పౌల్ట్రీ కోళ్ళను రక్షించడానికి వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ......డెస్క్

**CS**

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో -ఇసుక తవ్వకాలపై భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహాలకు ఇసుక తగినంత పరిమాణంలో లభ్యమయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వినియోగదారులకు అందుబాటు ధరకు సరఫరా చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త బృందాన్ని ఏర్పాటు చేసి ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలను, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కూడా కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో- రోడ్డు పెట్రోలింగ్, తనిఖీల కోసం – సంయుక్త బృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందని శాంతికుమారి చెప్పారు. అంతకుముందు ఆమె ఇసుక తవ్వకాల ప్రక్రియను క్రమబద్ధీకరించడంపై అధికారులతో చర్చించారు. ........PN

**పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల నిరసన**

తమ పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలంటూ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లాలోని వివిధ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకువచ్చిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత మూడు రోజుల నుండి జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల ఎదుట తమ వాహనాలు పత్తితో నింపి ఉంచామని అధికారులు ఏదో ఒక వంకతో పత్తి తీసుకోకపోవడంతో వాహనాల బాడుగలు పెరిగి నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు నిరసనకు మద్దతు తెలిపి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేశారు. .......ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం, నర్మాలలోని తెలంగాణ

సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్  ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు.                .....పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**బిసి కుల గణన పై మంత్రి పొన్నం ప్రెస్ మీట్**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన - దేశానికే మార్గదర్శకం అని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు కులగణన పై మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. బిజేపి దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోవాలని ఆ నాయకులను సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం జరిగేలా కృషి చేస్తుందని తెలిపారు.

పిటిసి, కరీంనగర్

**పొన్నం ప్రభాకర్ సంతాప ప్రకటన**

ఈ ఘటన పై  మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధితులను అక్కడి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పిటిసి, కరీంనగర్

**SANGAREDDY**

హైదరాబాద్ ఐఐటీ - ఉన్నత విద్యనందించడమే కాకుండా, సమాజంలో మార్పును తీసుకొచ్చే పరిశోధనలను ప్రోత్సహించడానికి కృషి చేస్తోందని ఆ సంస్థ సంచాలకులు బీ ఎస్ మూర్తి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ ఐఐటీ లో నగదు బదిలీ, ప్రోత్సాహకాలపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఎస్.మూర్తి ఉన్నత విద్యతో రాణించడం వల్ల సమానత్వం, సామాజిక పరివర్తన కలుగుతాయన్నారు. ఈ సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది.

PTC,

**పండిట్ దీన్ దయాళ్  వర్ధంతి**

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ  చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు..ఈ  సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు అమిరిషెట్టి రాజుకుమార్ మాట్లాడుతూ ఏకాత్మత మానవత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు..విదేశీ వస్తువులపై ఆధార పడితే నవభారత నిర్మాణం సాధించలేమని స్వదేశీ ఉత్పత్తులు ప్రోత్సహించి దేశ ఆర్థిక ప్రగతికి పునాదివేసారన్నారు..

పిటిసి, మంచిర్యాల జిల్లా...

**SANGAREDDY**

చిరు ధాన్యాల బోనస్ కల్పించి ప్రోత్సాహించాల్సిన అవశ్యకత ఉందని మాజీ శాసనమండలి సభ్యడు రాములునాయక్ అన్నారు. పాత పంటల జాతర ముగింపు ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా, ఝూరాసంఘం మండలం మాచునూరులో పాత పంటల జాతర ముగింపు ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మండలి మాజీ సభ్యుడు రాములునాయక్ మాట్లాడుతూ చిరుధాన్యాల బోనస్ కల్పించాలన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళతానని అన్నారు.  PTC



**<u>ACCIDENT:</u>** Seven devotees from Hyderabad were killed and two sustained injuries when the mini bus they were travelling in was allegedly rammed by a truck in Madhya Pradesh's Jabalpur district this morning. The devotees were returning from Maha Kumbh in Prayagraj in Uttar Pradesh in the mini bus at the time of the accident. The injuired were shifted to Government Medical College in Jabalpur where they are undergoing treatment. They were residents of Saroornagar, Tarnaka

and Nacharam of Hyderabad. According to the police, all deceased were in the mini bus travelling in Jabalpur district when a truck travelling from the opposite side collided with it. Due to the impact of the crash, seven died on the spot, while two sustained injuries said Jabalpur Rural additional superintendent of police Sonali Dubey. Chief Minister Revanth Reddy expressed deep shock over the tragic road accident. Upon receiving information about the incident, the Chief Minister alerted the authorities and directed them to ensure best possible medical treatment for the injured. Union Minister for Coal and Mines and BJP State President Kishan Reddy expressed deep shock over death of devotees. MIDDAY 15

**SEETHAKKA:** State Panchayat Raj & Rural Development Minister Danasari Anasuya Seethakka met with Centre for Research in Schemes & Policies (CRISP) Member Secretary retired IAS officer Subramaniam at the Secretariat today. The discussion mainly focused on strengthening Panchayati Raj institutions, improving rural education and healthcare systems and enhancing women's empowerment. CRISP, which collaborates with State governments in 14 States, has offered to extend its expertise and services to Telangana free of cost. Minister Seethakka emphasised the need for an actionable strategy to organise village councils, make gram panchayats self-sufficient, and introduce reforms in local governance. She urged CRISP to finalise this action plan before the completion of local elections and the formation of new governing bodies. As part of this collaboration, CRISP signed a Memorandum of Understanding (MoU) with the Telangana government. The agreement was formally exchanged between CRISP Member Secretary R. Subramaniam and the Director of the Centre for Rural Development (CRD) in the presence of Minister Seethakka, an official statement said. PN 15

**SC:** The meeting between Madiga Reservation Porata Samithi (MRPS) leader Manda Krishna Madiga and Chief Minister Revanth Reddy today concluded with a positive note, as both leaders discussed on the classification of Scheduled Caste (SC) sub-castes in detail. Manda Krishna Madiga praised the Chief Minister's commitment to the classification process and assured his full support, stating that he stands by the government. He also highlighted various challenges in the classification process and urged the government to address them effectively. Chief Minister Revanth Reddy reaffirmed the government's dedication to ensuring justice for Madigas and other SC sub-castes, emphasising that their efforts go beyond political considerations. He urged representatives to bring any objections or concerns to the attention of the Cabinet subcommittee and the legal commission for further review and resolution, an official statement said. PN 12

**BIRD FLU:** State Animal Husbandry department has stepped up surveillance across poultries in State in the wake of outbreak of bird flu in East and West Godavari districts in Andhra Pradesh where thousands of chickens died in the last few days. The bird flu was prevalent in poultry farms in East Godavari and West Godavari districts prompting officials to initiate precautionary measures. As Khammam is bordering district for West Godavari district, officials closed the border to prevent entry of vehicles loaded with chicken from the farms, officials said. Meanwhile Telangana government has asked officials of Animal Husbandry department to be on high alert and ensure proper preparedness to prevent ingress of avian influenza as highly pathogenic avian influenza (HPAI) was reported in other States. Special Chief Secretary to government, Sabyasachi Ghosh, in the circular, said that the Central government requested the States to strengthen bio security measures for preventing the spread to protect the poultry population. DESK 13

**ELECTRICITY:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu said that the Telangana government is fully prepared to meet electricity demand during the upcoming

summer. He held a review meeting with officials from the Southern Power Distribution Company Limited (SPDCL) at the Dr B.R. Ambedkar Secretariat today and, discussed the State's electricity supply plan. During the meeting, the Deputy Chief Minister analysed past electricity demand patterns and reviewed the measures taken by officials to ensure an uninterrupted power supply in the coming months. He instructed officials to take all necessary precautions to prevent power outages. PN 8



**CS:** Chief Secretary Santhi Kumari today held a teleconference with collectors of Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Peddapalli, Mancherial and Karimnagar districts on sand mining. She directed the collectors to formulate an action plan to ensure that sand for housing is available in sufficient quantity and supplied to consumers at a fair price. She instructed the collectors to constitute a joint team of revenue and police departments and conduct physical inspection of the reaches and stockyards. Collectors were also told to indentify the roads heading to the major sand markets in the State. She emphasised the need to constitute a joint team for road patrolling and checking with the involvement of police and transport department officials. Earlier Chief Secretary held a review meeting with officials on Mining (Sand) and discussed streamlining the process of sand mining. PN 12

**WALKOUT:** BRS legislators staged a walkout from the Public Accounts Committee (PAC) meeting held in the committee hall of the State Legislative Assembly today protested against the appointment of turncoat MLA Arekapudi Gandhi as the committee chairman. BRS MLAs Vemula Prashanth Reddy and Gangula Kamalakar and MLCs Satyavati Rathod and L. Ramana left the meeting in protest. Later talking to media persons at the BRS legislative party office, the MLAs called the appointment of the PAC chairman undemocratic and ignoring the main opposition. Opposing the appointment of Gandhi as PAC chairman, ignoring

party MLA Harish Rao's nomination, they demanded a review of the government decision. PN 10

**CYBER CRIME:** Union Home Minister Amit Shah today highlighted that the government is moving forward with a four-pronged strategy to tackle cyber crimes by emphasizing on convergence, coordination, communication, and capacity. The Home Minister was addressing a meeting of the Parliamentary Consultative Committee for the Ministry of Home Affairs on the topic of 'Cyber Security and Cyber Crime' in New Delhi. The Home Minister stressed that cybercrime has erased all geographical boundaries. He said the Ministry of Home Affairs has also taken several significant steps towards making India a cyber-safe nation. NSD 8



**WOMEN BUDGET:** State Women and Child Development Minister Annpurna Devi has said that a record allocation of more than 4 lakh crore rupees has been designated for women's welfare in the Union Budget 2025-26, marking an increase of more than 37 percent from the previous year. Briefing the media in New Delhi today, Union Minister announced the 7th Poshan Pakhwada, which will be held from 18th March to 2nd April this year. The event will focus on key themes such as the first thousand days of an infant's life, popularizing the beneficiary module, and promoting a healthy lifestyle to address obesity in children, among others.

**HEADLINES**

1. MRPS Chief Manda Krishna Madiga urge Chief Minister to address effectively various challenges in the SC classification process.
2. State government steps up surveillance across poultries in State in the wake of outbreak of bird flu in East and West Godavari districts in Andhra Pradesh.

3. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu says government is fully prepared to meet electricity demand during the upcoming summer.

4. After government decision to supply sand free of cost to Indiramma houses, State government asks collectors to formulate an action plan to ensure sand is available in sufficient quantity.

**ORDER**

SC – BIRD FLU – ELECTRICITY - SEETHAKKA

**BREAK**

– WALKOUT – ACCIDENT- CS – CYBER CRIME – WOMEN BUDGET – OTHER ITEMS IF ANY....